## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 49 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00

### హరీష్ రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోష్ రావు

# సీక్రెట్ మీడియా నాపైన దాడి చేస్తున్నాయి

- రేవంత్ రెడ్డి నిజమైన పాలమూరు పులినా? లేక పేపర్ పులినా...?
- రిజర్వేషన్ల విషయాన్ని పట్టించుకోకపోతే జాగృతి ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల ఇల్లు ముట్టడిస్తాం
- రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే సీఎం ఎందుకు స్పందించడం లేదు
- పాలమూరు పులిబిడ్డ రేవంత్ రెడ్డి కృష్ణానది ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు
- ఆల్మట్టి వివాదంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఘాటైన వ్యాఖ్యలు





హైదరాబాద్(ఆకాంక్ష) : నాపై హరీష్ రావు మీడియా, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోష్ రావు 'సీక్రెట్ మీడియా' నాపైన దాడి చేస్తున్నాయని బీఆర్ఎస్‌లో నాకు ఎదురైన ఇబ్బందులు రాష్ట్ర ప్రజలకు తెలుసాని బీఆర్ఎస్ నుంచి వచ్చిన పదవి వద్దని స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా చేశాను. మళ్లీ రాజీనామా

2 లో



# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ పల్లెల్లో సందడేసందడి
- రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు

నిజామాబాద్, సెప్టెంబర్ 20 : మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం, నీరు, గాలి, నిప్పు, భూమిలనుపంచ భూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను, చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవ రాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9 రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మల ను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవ

2 లో

### భారతీయుల నెత్తిన

# ట్రంప్ మరో పిడుగు

- హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
- ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
- వీసా కావాలన్నా... రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్



వాషింగ్టన్, సెప్టెంబర్ 20 :అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగు లుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలను కునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసు మును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్య నిర్వాహక ఉత్తర్వుపై శు

2 లో

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

- కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే
- ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా
- రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్, సెప్టెంబర్ 20 : సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెం చేందుకు కర్ణాటక

2 లో

### రహదారి భద్రత పేరిట

# ప్రజలపై భారమా



- వాహనాలు కొంటే పన్ను వేయడమా
- రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 :పెరిగి పోతున్న ప్రమా దాల నివారణకు రహదారి భద్రతా చర్య లు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారు లపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండి పడ్డారు. ఇది

2 లో

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

- శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



హైదరాబాద్, సెప్టెంబర్ 20 : తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటిం చారు. ఈ మేరకు సీఎం

2 లో

### తెలంగాణ సాంస్కృతిక

# జీవనానికి ప్రతీక బతుకమ్మ

- బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 20 : తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా

2 లో

# వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

- అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
- తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
- కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు



హైదరాబాద్, సెప్టెంబర్ 20 : హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుంద న్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్

2 లో



### ఐదేళ్లలో కోటిమంది

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్, సెప్టెంబర్ 20 : : మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదం ాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల

2 లో

### ఓట్ల చోరీకి...

# బోగస్ ఓట్లకు తేడా తెలియదు



- శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య
- రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా

హైదరాబాద్, సెప్టెంబర్ 20 : రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామచందర్

2 లో

# ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

మొదటిపేజీ తరువాయి

విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టీసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టీసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు చెల్లించిందని, 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు.

41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.

గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

మొదటిపేజీ తరువాయి

దం... ఆడపిల్లను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది.రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగారు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికి ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాన్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్టు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్నాత సృష్టి, స్థితి, లయాత్మక తత్త్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

మొదటిపేజీ తరువాయి

క్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకు న్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఈ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్టు యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

మొదటిపేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

మొదటిపేజీ తరువాయి

సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరఫున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్ఎస్ తుమ్మిళ్ల, పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు.

## ఓట్ల చోరీకి... బోగస్ ఓట్లకు తేడా తెలియదు

మొదటిపేజీ తరువాయి

రావు మాట్లాడుతూ... శ్యామ్ పిత్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. ఈసీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టెర్రరిజం, లెఫ్ట్ టెర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్టులతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది.

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

మొదటిపేజీ తరువాయి

నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి

కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని పేర్కొన్నారు.

## రహదారి భద్రత పేరిట ప్రజలపై భారమా

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం అని కేటీఆర్ మండిపడ్డారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైనచర్య అనిఆగ్రహం వ్యక్తం చేశారు.

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

మొదటిపేజీ తరువాయి

న్నట్లు గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు విలువ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# హరీష్ రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా నాపైన దాడి చేస్తున్నాయి

మొదటిపేజీ తరువాయి

ఇవ్వమంటే ఇస్తాను అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు శనివారం జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. కృష్ణానది జలాల సమస్య, ఆల్మట్టి ఎత్తు పెంపు వివాదం, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, బీసీల హక్కులపైన తాను కలిగిన అభిప్రాయాలను విపులంగా వెల్లడించారు.కృష్ణానది తెలంగాణకు ప్రాణదాయినిగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా వాటా కోసం కష్టపడి పోరాడామని కవిత గుర్తు చేశారు.ఉమ్మడి ఏపీలో కేసు వేస్తేనే స్టే వచ్చేది. కానీ ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఐదు మీటర్ల ఎత్తు పెంచి 100 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని నిర్ణయించింది. అదే జరిగితే కృష్ణానదిలో తెలంగాణ ప్రజలకు నీళ్లు అందక, కేవలం క్రికెట్ ఆడుకునే పరిస్థితి మిగులుతుందని వ్యాఖ్యానించారు.కర్ణాటక నిర్ణయంపై మహారాష్ట్ర అభ్యంతరం తెలిపి, తమ రాష్ట్రంలోని రెండు జిల్లాలు మునిగిపోతాయని అక్కడి సీఎం స్పష్టంగా చెప్పారు. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి మాత్రం మౌనం వహించడం ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే సీఎం ఎందుకు స్పందించడం లేదు? తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు గమనించాలని అన్నారు.రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన కవిత, "పాలమూరు పులిబిడ్డ రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు, కృష్ణానది ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అవసరం లేని విషయాలకు సుప్రీంకోర్టుకు వెళ్లే సీఎం, ఆల్మట్టి విషయంలో మాత్రం నోరుమూసి ఎందుకు కూర్చున్నారు? రేవంత్ నిజమైన పాలమూరు పులినా? లేక పేపర్ పులినా? అనేది ఈ సమస్యతో తేలిపోతుందని మండిపడ్డారు.అలాగే హైదరాబాద్‌లో జరగబోయే కృష్ణానది బోర్డు సమావేశంలో తప్పని సరిగా సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరవ్వాలని, అక్కడ ఆల్మట్టికి వ్యతిరేకంగా తెలంగాణ తరఫున బలమైన వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లకపోతే జాగృతి తరఫున మేమే వెళ్తాం. బనకచర్లపై వెళ్లినట్లుగానే ఆల్మట్టిపైనా పోరాటం చేస్తాం అని స్పష్టం చేశారు.ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా నియమించడం తప్పు అని కవిత ఆరోపించారు. "ఆ అధికారి మన రాష్ట్రానికి ఎందుకు మక్కువ చూపుతాడు? ఆయన్ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు.బీసీల సమస్యపై కూడా కవిత అసంతృప్తి వ్యక్తం చేశారు. "ముఖ్యమంత్రి బీసీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా జరపలేదు. రిజర్వేషన్ల విషయాన్ని పట్టించుకోకపోతే జాగృతి ఆధ్వర్యంలో మంత్రుల ఇళ్లు, సీఎం ఇల్లు ముట్టడిస్తాం" అని హెచ్చరించారు.గత సంవత్సరం రాజకీయ కారణాలతో బతుకమ్మ జరపలేకపోయాం. ఇప్పుడు జాగృతి ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొంటున్నాను. స్వంత ఊరు చింతమడక నుంచి ఆహ్వానం రావడంతో అక్కడి బతుకమ్మ వేడుకలకు వెళ్తున్నాను. దీన్ని రాజకీయ కోణంలో చూస్తారని నాకు తెలుసు" అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కాలంలో దసరాకు బతుకమ్మ పేరుతో చీరలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి రెండు చీరలు ఇస్తానని చెప్పినా, వాటికి బతుకమ్మ పేరు కాకుండా ఇందిరమ్మ పేరు పెడతానని అంటున్నారు. బతుకమ్మ పేరునే కొనసాగించాలి. లేకపోతే తెలంగాణ ఆడబిడ్డ పేరు పెట్టాలి. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసే ప్రయత్నం చేయకూడదని వ్యాఖ్యానించారు.కవిత తన ప్రసంగంలో చివరగా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యమని, జాగృతి తరఫున ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

# సీఎం సహాయనిధి నిధుల దుర్వినియోగం

## - పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వారే కీలక సూత్రధారులు

## - ఏడుగురు నిందితుల అరెస్టు



గోదావరిఖని (ఆకాంక్ష) :ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన నిధులను మోసపూరితంగా దుర్వినియోగం చేసిన కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు మరోసారి గట్టి చర్యలు చేపట్టారు. మొత్తం రూ.8,71,000 నిధులను కుంభకోణానికి గురిచేసిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన వారిని నకిలీ లబ్ధిదారులుగా గుర్తించి, మంజూరైన చెక్కులను తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసి, ఆ మొత్తాన్ని నగదుగా మార్చుకున్నారని విచారణలో తేలింది. దీంతో ప్రభుత్వం మోసపోయడమే కాకుండా నిజమైన లబ్ధిదారులు న్యాయం పొందకుండా మిగిలిపోయారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పోట్ల రవి (46), జనగామ నాగరాజు (40), మాటేటి భాస్కర్ (33), ధర్మారామ్ రాజు (50), కాంపల్లి సంతోష్ (35), చిట్యాల లక్ష్మి (65), ఆసంపెల్లి లక్ష్మి ఉన్నారు. వీరంతా పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. వీరిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్లు 254/2024, 273/2024, 284/2024, 470/2025, 476/2025 కింద కేసులు నమోదు చేశారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 409, 417, 419, 467, 120(బి)తో పాటు ఐటీ చట్టంలోని 66(సి) కింద నేరాలు మోపబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు జూబ్లీహిల్స్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి సెప్టెంబర్ 18న ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్‌లో ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. విచారణలో నిందితులు నేరంలో తమ ప్రమేయాన్ని అంగీకరించడంతో వారిని అధికారికంగా అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరిచారు. నిందితులు గోదావరిఖని గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. ఇదే కేసులో భాగంగా గతంలో జూలై 15న నిందితులు జోగుల నరేష్ కుమార్ (42), బాలగోని వెంకటేష్ (37), కొర్లపాటి వంశీ (24), పులిపాక ఓంకార్ (34)లను పోలీసులు అరెస్టు చేశారు. వీరు కూడా అదే తరహా మోసపూరిత పథకాన్ని అమలు చేసి నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మంత్రి కార్యాలయంలో పనిచేసిన నిందితుడు ఎన్నికల అనంతరం 230 మంజూరైన కానీ పంపిణీ కాని చెక్కులను చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్నాడు. వాటిలో 19 చెక్కులను నకిలీ వివరాలతో జూబ్లీహిల్స్ ఎస్‌బిఐ బ్రాంచ్‌లో జమ చేసి మొత్తాన్ని ఉపసంహరించుకున్నాడు. ఆ మొత్తం సహనిందితుల మధ్య పంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వెనుక ఉన్న మొత్తం నెట్‌వర్క్‌ను బయటపెట్టేందుకు పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటికే మరికొందరిని గుర్తించగా వారు పరారీలో ఉన్నారని వెల్లడించారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దుర్వినియోగం చేసిన నిధులను తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటేశ్వర రెడ్డి మార్గదర్శకత్వంలో, ఎస్హెచ్ఓ ఎస్. వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (జూబ్లీహిల్స్ డివిజన్), డీసీపీ ఎస్.ఎం. విజయ్ కుమార్ (వెస్ట్ జోన్, హైదరాబాద్) పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతోంది. ఈ కుంభకోణం వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యమంత్రి సహాయనిధి వంటి అత్యవసర నిధులను కూడా నకిలీ లబ్ధిదారులు లక్ష్యంగా చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నిజమైన బాధితులు న్యాయం పొందేందుకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి





పెద్దపల్లి(ఆకాంక్ష) : విద్యార్థులు భారత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి అన్నారు. శనివారం హనుమంతునిపేట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సదర్శించి కాసేపు వారితో ముచ్చటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పరిసరాలని పరిశుభ్రంగా వుంచుకొని, ఆరోగ్యంగా వుండాలని సూచించారు. చిన్నతనం నుండే సేవాభావం అలవాటు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థలకు దూరంగా ఉండలని, పోక్సో తదితర చట్టాలపై సమగ్రమైన విషయం పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ వెంటనే అప్డేట్ చేయాలని సీఐటియు డిమాండ్



గోదావరిఖని(ఆకాంక్ష) : గోదావరిఖని పట్టణంలో శనివారం జరిగిన ఒక ముఖ్య పరిణామంలో, సీఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నేతలు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గోదావరిఖని రీజనల్ సీఎంపిఎఫ్ కార్యాలయాన్ని సందర్శించి రీజనల్ కమిషనర్-1, కమిషనర్-2 లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం-1, 2, 3, భూపాలపల్లి ఏరియాల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ ఖాతాలను 2022%-%23 ఆర్థిక సంవత్సరంనుంచి ఇప్పటివరకు అప్డేట్ చేయలేదని, అలాగే పాస్ పుస్తకాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది కార్మికులు అపోహలు, అనుమానాలతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని నాయకులు స్పష్టం చేశారు. వెంటనే సీఎంపిఎఫ్‌ను అప్డేట్ చేసి, పాస్ పుస్తకాలు కార్మికులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అదే సమయంలో రీజనల్ కమిషనర్‌లు సానుకూలంగా స్పందించారు. తక్షణ చర్యలు తీసుకొని కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ ఖాతాలను అప్డేట్ చేసి, పాస్ పుస్తకాలను త్వరలో అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో కాంట్రాక్టు కార్మికుల్లో కొంత ఊరట నెలకొంది.

# వేములవాడలో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య



వేములవాడ(ఆకాంక్ష) : వేములవాడ పట్టణంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. సిరిసిల్ల మాజీ కౌన్సిలర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్(45)ను గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దారుణంగా హత్య చేశాడు. నాంపల్లి శివారులోని రహదారి పక్కన నిలిపి ఉంచిన తన కారులోనే రమేష్ హత్యకు గురయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు, సిరిసిల్లకు చెందిన రమేష్ గత కొంతకాలంగా వేములవాడ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. వ్యాపార లావాదేవీలలో పాత విభేదాలు, వ్యక్తిగత విరోధాల కారణంగా ఈ దారుణానికి పాల్పడ్డారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో రమేష్ తన కారులో ఉన్నప్పుడు దుండగుడు మెడపై కత్తితో పొడవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటనతో వేములవాడలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు. రమేష్ ఇటీవల వేములవాడలో కొత్తగా ఒక వెంచర్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ వెంచర్ పనుల్లో ఉండగానే ఆయన దారుణ హత్యకు గురికావడం స్థానికులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వ్యాపార సంబంధాలే హత్యకు కారణమా? లేక ఇతర కారణాలున్నాయా అన్నదానిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# సమన్వయంతో పనిచేసి అటవీ సంపద సంరక్షించాలి

## - జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..





పెద్దపల్లి బ్యూరో (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపి లు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్‌లో నక్కల ఒర్రెపై వంతెన నిర్మించాలి



కాల్వశ్రీరాంపూర్((ఆకాంక్ష) : మల్యాల-పోచంపల్లి గ్రామాల మధ్యనున్న నక్కల ఒర్రెపై తక్షణమే వంతెన నిర్మించాలని గ్రామస్తులు, స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు కలిసి నక్కల ఒర్రెను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో ఈ ఒర్రె దాటడం రైతులకు ప్రాణాపాయం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్యాల గ్రామ రైతుల వ్యవసాయ భూములు ఎదురుపక్క ఉన్నందున ప్రతిసారి ఒర్రె దాటాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు సమస్యను చెప్పినా నామమాత్రపు పనులు చేసి నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పోచంపల్లి నుండి ఓదెల మల్లిఖార్జున దేవస్థానం వరకు రూ.10 కోట్ల నిధులతో రహదారి మంజూరు అయినప్పటికీ, పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలకు ఉపయోగం లేకుండా పోయిందని తెలిపారు.

# జిల్లా స్థాయి చెస్ పోటీలు

గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లిలో ఈనెల 22న సోమవారం పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య, పడాల నాగరాజు సంయుక్త ఆధ్వర్యంలో పడాల చిన్న మల్లయ్య గౌడ్ స్మారకర్థం చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, ఎం. భాను విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడా కారులు సోమవారం ఉదయం 9 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపం (రిక్రియేషన్ క్లబ్)లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ.1500 నుండి ఎనిమిదో బహుమతి రూ.200 వరకు నగదు బహుమతులు, అండర్ 9, 11, 15 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ చెస్ బోర్డులు, పావులు తామే వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేసారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించబడుతుందని, పాల్గొన్న క్రీడాకారులందరికీ సర్టిఫికెట్లు ఇవ్వబడుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9515342207, 9848676263, 8096659481 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.



## ధర్మారం మండలంలో కొండచిలువను చంపేసిన గ్రామస్తులు

ధర్మారం(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘటన స్థానికులను కాసేపు భయాందోళనకు గురిచేసింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపాన తాత్కాలిక గుడిసెలలో నివాసముంటున్న ప్రజల వద్దకు కొండచిలువ ప్రవేశించింది.సమీప ప్రాంతం నుంచి వచ్చిన ఆ కొండచిలువ నేరుగా కోళ్ల గూటిలోకి వెళ్లి ఒక కోడిని మింగేసింది. ఆరుబయట కోళ్లు అరవడంతో మెలకువ వచ్చిన స్థానికులు పరిస్థితిని గమనించారు. గూటిలో భారీగా ఉన్న కొండచిలువను చూసి భయాందోళనకు గురైన వారు దానిపై దాడి చేశారు. ఈ క్రమంలో కొండచిలువ నోట్లో పట్టుకున్న కోడి బయటికి వదిలేసింది. అనంతరం ఆ కొండచిలువను పూర్తిగా చంపి దూరంగా పారవేశారు.ఆకస్మికంగా కొండచిలువ ప్రత్యక్షం కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. స్థానికులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.



## గ్రామపంచాయతీ సపాయి సిబ్బంది విధి నిర్వర్తనలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో శనివారం స్వచ్ఛతా హీ సేవ-2025 కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ (ఎంపీడబ్ల్యూస్) కోసం వైద్య శిబిరం నిర్వహించారు. కొలనూర్ ప్రభుత్వ దావఖానలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఎంపీడబ్ల్యూస్ కు బీపీ, షుగర్, రక్తపరీక్షలు చేశారు.ఈ సందర్భంగా వైద్యుడు డాక్టర్ సంజనేష్ కుమార్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సపాయి సిబ్బంది విధి నిర్వర్తనలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పనిలో అలసట, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ దావఖానలో వైద్యులు సంప్రదించాలని ఆయన స్పష్టం చేశారు.కొలనూర్ పీహెచ్సీ పరిధిలోని 9 గ్రామపంచాయతీలకు చెందిన మల్టీ పర్పస్ వర్కర్లు ఈ మెడికల్ క్యాంపులో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా, హెల్త్ సూపర్వైజర్ గోవర్ధన్, హెచ్ఈఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థినీలు

ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటేందుకు ఎంపికై సత్తా చాటారు. ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు ఉత్కపల్లికి చెందిన ఆళ్ల శరణ్య రెడ్డి, ఉడుత శ్రీవల్లి ఎంపిక కావడం పాఠశాల వర్గాలను ఆనందంలో ముంచెత్తింది.ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఇద్దరు విద్యార్థినులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి పేరుప్రతిష్టలు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాంబయ్య, పీడీ హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని శరణ్య, శ్రీవల్లిని అభినందించారు.

## హుజురాబాద్‌లో వికలాంగుల పింఛన్ పెంచాలని గ్రామపంచాయతీ ముట్టడి



హుజురాబాద్(ఆకాంక్ష) : హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామపంచాయతీ వద్ద వికలాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ముట్టడి కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవు నూరి రవీందర్, తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, వికలాంగులు, వితంతువులు, వృద్ధుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం సమాజానికి శ్రేయస్కరమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో పింఛన్ పెంపు హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడం దురదృష్టకరమని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్ దారులకు పెంపును ప్రకటించాలని డిమాండ్ చేశారు. తరువాత గ్రామ కార్యదర్శి గిన్నారపు లావణ్యకు ప్రతినిధులు మెమోరాండం అందజేశారు.ఈ ముట్టడిలో వికలాంగులు వెంకేపల్లి మధుసూదన్, గాజే లక్ష్మి, ప్రియా చందుపట్ల, విట్టల్ మంతెన, భాస్కర్, సంధి మల్లారెడ్డి, ఏఎంసీ మెంబర్ లోకిని రాజకుమార్, బొంగోని శ్రావణ్, ప్రజా నాయకులు గాజుల హరీష్, చింత శ్రీనివాస్, కంకణాల కుమార్, ఒళ్ళాల నరేష్, కంకణాల కొమురయ్య, చింత శ్యామ్, బొల్లెవేని కనకమ్మ, బొల్లెవేని మీనమ్మ, గాజ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో విషాదం

### - పది రూపాయల కాయిన్ మింగి ప్రాణాలు కోల్పోయిన 5వ తరగతి విద్యార్థినీ



యాదాద్రి భువనగిరి(ఆకాంక్ష) : పది రూపాయల కాయిన్ మింగిన చిన్నారి ప్రాణాలు కోల్పోయిన ఘటన శనివారం భీమనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన ధ్యానమైన శేఖర్%-%జ్యోతి దంపతుల కుమార్తె నిహారిక (10) స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది. ఆటలలో భాగంగా పది రూపాయల కాయిన్‌ను మింగేసింది.ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు బాలికను వనస్థలిపురంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆపరేషన్ చేసి కాయిన్‌ను తొలగించారు. శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ చేసిన బాలిక శనివారం తెల్లవారుజామున ఆకస్మిక అస్వస్థతకు గురైంది. నిద్రలేపేందుకు ప్రయత్నించగా బాలిక ముఖం ఆకుపచ్చగా మారి అపస్మారక స్థితిలో కనిపించింది.వెంటనే తల్లిదండ్రులు తిరిగి అదే ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మరణించిందని ప్రకటించారు. ఆపరేషన్‌లో నిర్లక్ష్యం, ఇన్‌ఫెక్షన్ కారణంగానే నిహారిక మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగిన వారు వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో చిన్నారి మృతిచెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దేవాలయానికి తరలివచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### - వేయిస్తంభాల దేవాలయంలో బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ(ఆకాంక్ష) : చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో ఈ 21న బతుకమ్మ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయి, సిటీ డీసీపీ సలీమా, ఏసీపీ నరసింహారావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సీఐ మచ్చ శివకుమార్, ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, కేంద్ర పురావస్తుశాఖ సీఏ అజిత్, దేవాలయ ఈవో డి.అనిల్‌కుమార్, ప్రధానార్చకుడు గంగు ఉపేందర్‌శర్మ, టూరిజం శాఖ అధికారి శివాజీ తదితరులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయానికి తరలివచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తూర్పు గేటు వద్ద బ్యారిగేట్స్ ఏర్పాటు చేసి, వీఐపీలను, మంత్రులను ఆ ద్వారానికే అనుమతించాలని ఆదేశించారు. దర్శనం అనంతరం వీఐపీలను స్టేజీపైకి స్వాగతించాల్సిందిగా సూచించారు. వీఐపీలు ప్రత్యేకంగా బతుకమ్మ ఆడేందుకు పెద్ద బతుకమ్మను ఏర్పాటు చేయాలని సూచించారు.దేవాలయ ప్రాంతమంతా విద్యుత్ అలంకరణ ఉండేలా విద్యుత్ శాఖ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మైక్ సెట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను నియమించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించాలని, 22వ తేదీ ఉదయం 7 గంటలకల్లా బతుకమ్మ పువ్వులు తొలగించి శుభ్రత పాటించాలన్నారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయి మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున దేవాలయ ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మాస శివరాత్రి పురస్కరించుకొని రుద్రేశ్వరీ-రుద్రేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేందర్‌శర్మ తెలిపారు.

## ఆసరా చేయూత పెన్షన్ల పెంచాలని ఎంఆర్వో, గ్రామ కార్యదర్శులకు వినతి

ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా పోత్కపల్లి గ్రామంలో శనివారం ఆసరా చేయూత పెన్షన్ల పెంపుదల అమలు కోసం విన్నపం నిర్వహించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ప్రస్తుతం ?2,000గా ఉన్న ఆసరా పెన్షన్‌ను ?4,000కి పెంచాలని, వికలాంగుల పెన్షన్‌ను ?6,000కు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డయాలసిస్ మరియు కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు ప్రత్యేకంగా ?15,000 చొప్పున పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులకు వెంటనే మంజూరు చేసి మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించారు.ఈ డిమాండ్లను ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్, సిపిహెచ్‌పిఎస్, ఎంఎస్‌పి తదితర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఆర్వో, గ్రామ కార్యదర్శులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఇఎస్ విలేజ్ ప్రెసిడెంట్, ఇంచార్జ్ అంబాల పోశాలు, కో-ఇంచార్జ్ రాజేందర్ తదితరులు మాట్లాడారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పేద, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని విన్నవించారు.



## జగిత్యాలలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన

జగిత్యాల(ఆకాంక్ష) : జాతీయ పోషణ మాసం లో భాగంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితారాణి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు ఉండేలా చూసుకోవాలని, అలాగే ప్రతీ రోజు కనీసం ఒక పూట చిరుధాన్యాలతో కూడిన భోజనం చేయాలని సూచించారు. అభాకార్డు, అపార్ కార్డు ప్రాముఖ్యతను వివరించి వాటిని అందరూ పొందాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఎన్ఎం మాదేశి శిరీషా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, అందరూ సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, ఆశ కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్‌లో ప్రభుత్వ దవఖానలో ఫ్రీజర్ పనిచేయక కుళ్లిపోయిన మృతదేహం


హుజూరాబాద్(ఆకాంక్ష) : హుజూరాబాద్ ప్రభుత్వ దవఖానలో నిర్లక్ష్యం కారణంగా పెద్ద ఎత్తున కలకలం రేగింది. మార్చురీలోని ఫ్రీజర్ పనిచేయకపోవడంతో మృతదేహం కుళ్లిపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే%ో% శుక్రవారం శంకరపట్నం మండలం కొత్తగట్టుకు చెందిన లారీ డ్రైవర్ కుల్దీప్ సింగ్ (45) గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని హుజూరాబాద్ ప్రభుత్వ దవఖాన మార్చురీకి తరలించి ఫ్రీజర్‌లో ఉంచారు. అయితే, శనివారం ఉదయం బంధువులు వచ్చి చూసేసరికి మృతదేహం పూర్తిగా కుళ్లిపోవడంతో దుర్వాసన వెదజల్లింది. ఈ దృశ్యాన్ని చూసి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఆసుపత్రి సిబ్బందిపై బంధువులు ప్రశ్నలు ఎత్తారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ నారాయణరెడ్డి మాట్లాడుతూ "ఫ్రీజర్ టెంపరేచర్ నార్మల్‌గా చూపిస్తున్నప్పటికీ, వాస్తవానికి అది పని చేయడం లేదని ఈ ఘటనతో బయటపడింది. ఇలాంటి నిర్లక్ష్యం మళ్లీ జరగకుండా వెంటనే చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ దవఖానలో సదుపాయాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మరణించిన కుల్దీప్ సింగ్ మృతదేహం ఈ నిర్లక్ష్యానికి బలి కావడం పట్ల తీవ్ర విచారం వ్యక్తమవుతోంది.


# సింగరేణి కార్మికులకు 40% లాభాల వాటా వెంటనే చెల్లించాలి

## - రామగుండం రీజియన్ లో టిఎన్టీయుసి నిరసనలు




గోదావరిఖని(ఆకాంక్ష): 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి సంస్థ నికర లాభాలను తదనుగుణంగా కార్మికులకు చెల్లించే లాభాల వాటా శాతాన్ని కూడా సింగరేణి యాజమాన్యం ప్రతి ఏటా దసరా పండుగకు ముందే వెల్లడించేవారు. కానీ దసరా పండుగ సమీపిస్తున్నప్పటికి సింగరేణి యాజమాన్యం ఇంతవరకు 2024-25 వార్షిక లాభం మరియు కార్మికుల వాటా వెల్లడించలేదు. సింగరేణి సంస్థ ప్రగతికి పునాదులుగా నిలుస్తున్న కార్మికులు 72 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 69.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 96% లక్ష్యాన్ని చేరుకొని రికార్డు స్థాయి ఉత్పత్తిని నమోదు చేసారు. కాబట్టి తక్షణమే సింగరేణి కార్మికులకు లాభాల వాటా 40 శాతం ప్రకటించాలని అలాగే సింగరేణి అనుబంధ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా సింగరేణి సంస్థ తమ లాభాల వాటాలో నుండి 30 శాతం వాటా చెల్లించాలని పక్షాన డిమాండ్ చేస్తూ...శనివారం రామగుండం రీజియన్ జిఎం కార్యాలయాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి)జనరల్ సెక్రెటరీ టి. మణిరామ్ సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ.. గతంలో సింగరేణి యాజమాన్యమును ఒప్పించి కార్మికులకు లాభాల వాటా ఇప్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిదే అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఐదు జాతీయ కార్మిక సంఘాల నాయకులతో సమావేశమై అనంతరం సింగరేణి యాజమాన్యంతో చర్చించి లాభాల వాటా పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. మొదట 10 శాతంగా ఉన్న కార్మికుల లాభాల వాటా క్రమేపి పెరుగుతూ ప్రస్తుతం 33 శాతం చెల్లిస్తూ సింగరేణి యాజమాన్యం చేతులు దులుపుకుంటుంది. కాబట్టి ఇక నుండి సింగరేణి లాభాల వాటాలో నుండి సింగరేణి కార్మికులకు లాభాల వాటా 40 శాతం, కాంట్రాక్టు కార్మికులకు 30శాతం వాటా తప్పనిసరిగా చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ముదుగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు, పెగడపల్లి రాజనర్సు కోశాధికారి, కొండి శ్రీనివాస్ అధ్యక్షురాలు ప్రచార కార్యదర్శి, కామెర రాజబాబు, బెక్కం వీరేందర్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, సుందిల్ల స్వామి, కనకం పోచమల్లు, రెడ్డి స్వరాజ్యం, మాటేటి లక్ష్మి రాష్ట్ర మహిళా, బరిగెల కళావతి, కూసే నర్మద రొడ్డ బానమ్మ, చిట్యాల అశ్విని, రాజేశ్వరి, బండారి స్రవంతి మరియు నాయకులు పాల్గొన్నారు.









# బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు ఆపదలో ఉన్నా పార్టీ అండగా ఉంటుంది



ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాపర్తి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ ఆపద సమయంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ శ్రేణులు రాజు భార్య శిరీషకు ఆర్థిక సహాయంగా ?12,600 అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, రూపునారాయణపేట గ్రామ అధ్యక్షులు బినవేణి పర్శరాములు గౌడ్, ఓదెల గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాజుల గణపతి గౌడ్, నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్, గడ్డం శ్యామ్, సూత్రాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరైనా ఆపదలో ఉన్నా పార్టీ అండగా ఉంటుందని, రాజు కుటుంబానికి భవిష్యత్తులోనూ తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఖమ్మం రూరల్‌లో ముగ్గురు దొంగలు అరెస్ట్

## - 20 లక్షల విలువైన బంగారం స్వాధీనం



ఖమ్మం(ఆకాంక్ష) : ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను ఖమ్మం సిసిఎస్, రూరల్ రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏసీపీ తిరుపతిరెడ్డి ఈ విషయాలను వెల్లడించారు. రఘునాధపాలెం మండలం రేగులచర్ల గ్రామానికి చెందిన జంగా వెంకన్న, వెల్లబోయిన లక్ష్మణరావు, కొత్తగూడెం జిల్లా ఎదురుగడ్డకు చెందిన పల్లపు సంపత్తులు ముఠాగా ఏర్పడి పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సిసిఎస్ సివిల్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి వీరిని అదుపులోకి తీసుకున్నారని వివరించారు. విచారణలో నిందితులు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, గొల్లగూడెం, మద్దులపల్లి గ్రామాలతో పాటు నేలకొండపల్లి, కానాపురం, రఘునాధపాలెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ వరుస దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 190 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 20 లక్షల రూపాయల విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అనంతరం వారిని జిల్లా కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ కేసు విజయవంతంగా చేధనలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పీసీలు శ్రీనివాస్, దశరథ, నాగేంద్రప్రసాద్, రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ పీసీ సంజీవ్ కుమార్, సిసిఎస్ సిబ్బంది హరికృష్ణ, నరసింహారావు, సుధీర్, సంజీవ్, జానీ పాషా, మంగ్త్యలను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు.

# బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ 19వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

## - వనపర్తి జిల్లా బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకుల శివ,

వనపర్తి జిల్లా, (ఆకాంక్ష న్యూస్) : బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ 19వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా బిఎస్ఎఫ్ కార్యనిర్వాహక అధ్యక్షులుఆకుల శివ పిలుపునిచ్చారు. శనివారంప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి సభకు సంబంధిం చిన కరపత్రాలను బిఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకుల శివ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సమాజంలో ఉండబడే సబ్బండ వర్గాల అన్ని కులాలకు విద్యా,ఉద్యోగ ,సామాజిక రాజకీయ రంగాలలో న్యాయం జరగాలని సంకల్పం తో అన్ని కులాలజీవితాలలో వెలుగులు నింపాలని దృఢనిచ్చ యంతో పనిచేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్, పెరియార్,నారాయణ గురు, చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య, కొమరం భీం, ఉద్ధంసింగ్ యొక్క పోరాటాన్ని వారి త్యాగాలను వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని దృఢ సంకల్పంతో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో 2006 సెప్టెంబర్ 28న ఎన్నో చారిత్రాత్మక సంఘటనలకు, సామాజిక ఉద్యమాలకు నిలయమైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా బిఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు బిఎస్ఎఫ్ బహుజన విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతూ వారి సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా ఉంటూ అధికారులు, విద్యావంతులు మేధావులు ప్రొఫెసర్స్ యొక్క సహకారంతో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తూ వారి యొక్క మన్ననలు పొందుతూ పొందుతూ బిఎస్ఎఫ్ రాష్ట్రంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిష్కరించి నేడు సందర్భంగా 19వ వసంతంలోకి అడుగుపెడుతున్నందుకు గర్వపడుతూ సెప్టెంబర్ 28న ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే బిఎస్ఎఫ్ 19వ ఆవిర్భావ సభకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా బహుజన విద్యార్థులందరు అధిక సంఖ్యలో పాల్గొని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ 19వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మాంట్ ఫోర్ట్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

## - తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల సందడి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల బ్యూరో, డాక్టర్ యం యస్ చిన్ని,20 సెప్టెంబర్ 2025,శనివారం ,ఖమ్మం : శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను గుట్టల బజార్ మాంట్ ఫోర్ట్ హై స్కూల్లో ఉత్సాహంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించబడగా , పేరెంట్స్ , ఉపాధ్యాయునిలు , విద్యార్థినులు రంగురంగుల దుస్తుల్లో, విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయునిలు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తయారుచేసి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ పాటలు పాడారు . పాఠశాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించుకుంది . ఈ వేడుకలో తల్లిదండ్రులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . ఇది విద్యార్థులకు తమ సంస్కృతి , సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు , ఇది ప్రకృతిని , జీవితాన్ని పూజించే పండుగ . మన సంస్కృతిని , వారసత్వాన్ని భావితరాలకు అందించడం చాలా అవసరం . విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇలా కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ వేడుకలు విద్యార్థులలో వారి కుటుంబాలలో సాంస్కృతిక స్ఫూర్తిని , ఐకమత్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం ముగింపులో, సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు .

# విద్యార్థిని.ఉపాధ్యాయులతో బతుకమ్మ సంబరాలు

## - కార్పొరేటర్ రాగం నాగేంద్రర్ యాదవ్

శేరిలింగంపల్లి,(ఆకాంక్ష న్యూస్) : నియోజకవర్గం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థినీలతో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు..9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ అన్నారు. పాఠశాలలకు రేపటి నుండి సెలవు ప్రకటించడంతో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి



జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు.

# యువకుడిపై కత్తితో దాడి

గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 5వ ఇంక్లైన్ కృష్ణ నగర్ వద్ద సొల్లు కుమారస్వామి అనే యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు సమాచారం. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం బాధితుడిని గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# వనపర్తిలో నేటి నుంచి సెపక్తక్రా పోటీలు

## - ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా సెపక్తక్రా అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్







వనపర్తి జిల్లా,(ఆకాంక్ష న్యూస్) 20.సెప్టెంబర్ :ఈనెల 21 నుంచి 22 వరకు వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ సెపక్తక్రా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సెపక్తక్రా అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

శనివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించే క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని గతంలో ఉన్న పది జిల్లాల పరిధిలో మొత్తం 20 టీములు ఈ పోటీల్లో పాల్గొంటారని 10 టీములు మహిళలు 10 టీంలు పురుష క్రీడాకారులు సెపక్తక్రా టోర్నమెంటులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ క్రీడా పోటీలను రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి. రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరవుతున్నారని ఈ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సెపక్తక్రా పోటీల్లో వనపర్తి నియోజకవర్గం లోని జిల్లా ఖిల్లా గణపురం మండలానికి చెందిన జాతీయ క్రీడాకారుని వనిత ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని ఆమె కూడా ఈ క్రీడా పోటీలో పాల్గొంటూ మరోసారి జాతీయస్థాయి నేషనల్ పోటీలకు అర్హమవుతున్నారని తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక అయిన క్రీడాకారులు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈ క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు. భాస్కర్ గౌడ్ భాస్కర్ రెడ్డి. గట్టు వెంకన్న. స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరవుతున్నారని ఈ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్. భాస్కర్ రెడ్డి. గట్టు వెంకన్న. ఉప్పల భాస్కర్. జగదీశ్ రెడ్డి. తదితరులు ఉన్నారు.

# శ్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేసేవరకు సిపిఐ(ఎం) పోరాడుతుంది



తెలంగాణ, (ఆకాంక్ష న్యూస్) : వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు రహదారి లేక పేద ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, పేద కుటుంబంలో మరణం సంభవిస్తే బంధువులు చందాలు వేసుకొని దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితిలో హనుమాన్ బజార్ పేద ప్రజలు బ్రతుకుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం సిపిఐ(ఎం) వైరా శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ బజార్ స్మశాన వాటికకు బౌండరీలు ఏర్పాటు చేసి శాశ్వతంగా రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ గురులింగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ హనుమాన్ బజార్ స్మశాన వాటికకు రహదారి లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎవరికైనా మరణిస్తే స్మశాన వాటికకు వెళ్ళటానికి రహదారి లేక ముండ్ల కంప చెట్లను తొలగించడానికి జేసీబీ వాడాల్సి వస్తుందని, పేద కుటుంబంలో మరణం సంభవిస్తే చందాలు వేసుకొని దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూట మరణం సంభవిస్తే దహనం చేయడానికి మోకాళ్ళ లోతు బురద, ముళ్ళ కంపతో కుటుంబ సభ్యులు నరకం చూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల కష్టాలు పాలకులకు పెట్టడం లేదని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని కబ్జాదారులు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాలకులు, అధికారులు కబ్జాదారుల కొమ్ముకాస్తున్నారని, రెవిన్యూ అధికారులు గతంలోనే సర్వే చేసి బౌండరీలు ఏర్పాటు చేసినా మున్సిపాలిటీ అదికారులు శాశ్వతంగా హద్దులు నిర్ణయించి రహదారి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి స్మశాన వాటికకు హద్దులు నిర్ణయించి శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హనుమాన్ బజార్ స్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాడుతుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ గురులింగం స్పందిస్తూ శ్మశాన వాటికను సందర్శించి సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, బాజోజు రమణ, వైరా శాఖ కార్యదర్శి ఓర్సు సీతారాములు, మాడపాటి వెంకటేశ్వరరావు, అమరనేని కృష్ణ, నుకల వేంకటేశ్వరరావు, వల్లేపు కొండలు, దేవళ్ళ క్రిష్ణ, వల్లేపు రాము, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబ్, దుగ్గిరాల బాలస్వామి, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, మాడపాటి సుజాత, దేవళ్ళ మంగ, మాడపాటి రామారావు, దండిగిరి వెంకటేష్, వేముల గోపి, ఉప్పు రాజేశ్వరి, వేముల భూలక్ష్మీ, సైదమ్మ, భైరవ వెంకటేశ్వర్లు, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు, సిబ్బంది ఆయుధాలపై పరిజ్ఞానం పెంచుకోవాలి

## - ఆయుధాల నైపుణ్యాన్ని పరీక్షించుకున్న జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది,
## - క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు తేవాలి,
## - జిల్లాలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించి న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్







వనపర్తి జిల్లా,(ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్2025 : వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ పట్టాలియన్ ఫైరింగ్ రేంజ్ లో ఈ ఏడాది ఫైరింగ్ ప్రాక్టీసు 3 రోజులు నిర్వహించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసులో చేయించారు. ఒక్కొక్కరికి పది రౌండ్లు చేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, వనపర్తి జిల్లా సాయిదలాల అదనపు ఎస్పీ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఫైరింగ్ చేసి ఆయుధ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీసులో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అదేవిధంగా ఫైరింగ్ లో ప్రతిభను కనబర్చిన పోలీసు అధికారులు,సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయుధాలను క్రమం తప్పకుండా శుభ్రపరచుకోవాలని ఆదేశించారు. సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించాలి. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచిజీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీసుశాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావల న్నారు. చెడువ్యసనాలకు,చెడు స్నేహాలకు అలవాటుపడి, విధులలో నిర్లక్ష్యంతో, పోలీసుశాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు . స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేదలందరికీ ఇళ్లు

## - అర్బన్ 2.0 (పి ఎం ఎవై- యు 2.0)



తిరుపతి జిల్లా,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ సూళ్లూరుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యం లో అంగీకార్ -2025 ప్రచార అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా హౌసింగ్ లబ్ధిదారులకు మరియు ప్రజలకు ఈ పథకం యొక్క ప్రయోజనాలు తెలియజేయడం, పి ఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన ప్రయోజనాలను లబ్ధిదారులకు చేరవేయడం, కొత్తగా నిర్మించబడిన ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించడం తదితర విషయాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో అంగీకార్ -2025 ప్రచారకార్యక్రమాన్ని సూళ్లూరుపేట పట్టణంలో పెద్ద ఎత్తున ఊరెంగిపు నిర్వహించి నినాదాలు చేయడం జరిగినది రెండు నెలల పాటు చెప్పట్టే విధంగా (సెప్టెంబరు మరియు అక్టోబర్ ) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగిందని సూళ్లూరుపేట మున్సిపాలిటీ కమిషనర్ గౌరవ కె చిన్నయ్య తెలియజేశారు.అంగీకార అవగాహన..2025.. కార్యక్రమంలో భాగంగా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గౌరవ సూళ్లూరుపేట పురపాలక సంఘ కమిషనర్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పురపాలక సంఘం నందు అంగీకర అవగాహన ర్యాలీ నిర్వహించబడింది ఈ ర్యాలీ పురపాలక సంఘ కార్యాలయం నుండి స్థానిక పాండురంగస్వామి గుడి వరకు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డి ఆర్ కేశవ్ ఎపి టిడ్కో స్పెషలిస్ట్, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, శానిటేషన్ వర్కర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రాజుపాలెం లో బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ

బెల్లంకొండ,(ఆకాంక్ష న్యూస్) : పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో శనివారం రోజు యూరియా కట్టలు పంపిణీ కార్యక్రమం లో మండల బిసి సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారి ఆదేశానుసారంగా బెల్లంకొండ మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో చంద్రాజుపాలెం గ్రామ ప్రజలకు యూరియా పంపిణీ చేయటం జరిగినది, బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా యూరియాను అవసరానికి సరిపడా వాడాలి, అంతేకాకుండా యూరియాకు బదులు నా నో యూరియాని మనం పైర్లకు వాడితే యూరియా నుఅవసరాన్ని కూడా తగ్గించగలుగుతాం అని అన్నారు నానో యూరియాని పైర్లపై స్ప్రేయింగ్ చేయటం వలన పైర్లు కూడా బాగుంటాయని తెలియజేశారు అప్పుడు యూరియా కొరతను కూడా ప్రజలు చాలావరకు తగ్గించుకోగలుగుతారని ఆయన తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు ఆనంద్ మణికంఠ నితీష్ ఏసుపాదం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆరోగ్యం



## తాటికల్లుతో వచ్చే లాభాలు తెలిస్తే తాగకుండా ఉండలేరు..

# కల్లు-నీరా మధ్య తేడా ఇదే

**మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు గురించి తెలియని వారుండరు. తాటికల్లుని దివ్య ఔషధంగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో దావత్ లలో ఖచ్చితంగా కల్లు ఉంటది. కోటీశ్వరుల ఇంట్లో ఫంక్షన్ అయినా కల్లు ఖచ్చితంగా ఉండితీరాల్సిందే. పిల్లలు, పెద్దలు, మహిళలు అన్ని వయస్సుల వారు కల్లుని తాగుతారు. ఇది తెలంగాణ కల్చర్ అని వాళ్లు చెబుతుంటారు. హైదరాబాద్ లో కూడా కల్లు అమ్మే దుకాణాల ఏర్పాటుకి కూడా ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే.**

**తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి గీతకార్మికులు కల్లు తీస్తారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి అసలు తాటి కల్లు తాగితే ఏం ప్రయోజనం ఉంటుందో ఇక్కడ చూడండి.**

తాటికల్లుతో ఈ ప్రయోజనాలు తాటికల్లులో విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే పూర్వీకులు తాటిచెట్టుని కల్పవృక్షంగా చెప్పేవారు. ప్రతి ఆరోగ్య సమస్యకి కల్లు ద్వారానే పరిష్కారం వెతుక్కునేవారు. తాటికల్లులో విటమిన్ B,విటమిన్ C,ఐరన్,ప్రొటీన్లు పుష్కలంగా ఉ ంటాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తాటికల్లు శరీర వేడిని కూడా తగ్గించే గుణాన్ని కలిగి ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తూ దాహం తీర్చడంలో తాటికల్లు సహాయపడుతుంది. తాటికల్లుని కొంతమంది హెల్త్ టానిక్ లా వాడతారు..ఎందుకంటే ఇది శరీరానికి తేలికపాటి ఎనర్జీని ఇస్తుంది. కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అప్పుడే చెట్టు నుంచి తీసిన తాటికల్లు తాగితే అందులో ఉండే ఓ సూక్ష్మజీవి కడుపులో ఉన్న క్యాన్సర్ కారకాన్ని నాశనం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. చెట్టు నుంచి తీయగానే తాగితే ఈ ఫలితాలు అందుతాయి. డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణం అయ్యే వైరస్ కు తాటికల్లు యాంటిబయాటిక్‌గా పనిచేస్తుంది. ముఖ్యంగా నగరాలు, పట్టణాలలో నివసించేవాళ్లు ప్రతిరోజు మసాల ఆహారాలు, జంక్ ఫుడ్స్ వంటివి తీసుకుంటారు. దీంతో ఉదర సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి కల్లు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. కల్లులో ఉండే గుణాలు కడుపుని క్లీన్ చేస్తాయి. కల్లు,నీరా మధ్య తేడా ఇదే చాలామంది కల్లు,నీరా రెండూ ఒకటే అనుకుంటున్నారు. కానీ నీరా, కల్లు మధ్య చాలా తేడా ఉంటుంది. కల్లులో ఆల్కహాల్ కంటెంట్ ఉంటుంది. నీరాలో ఆల్కహాల్ కంటెంట్ ఉ ండదు. తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి నీరా సేకరిస్తారు. అయితే ఇలా సేకరించిన నీరాని సూర్యోదయం కంటే ముందే తాగాలి. ఎందుకంటే టెంపరేచర్ ఆరు డిగ్రీలు పెరిగితే నీరా పులిసిపోయి పులసి పోయి కల్లుగా మారుతుంది. చెట్ల నుంచి కల్లు కావాలంటే నీరాలో ఈస్ట్ అనే పదార్థం కలుపుతారు. ఆల్కహాల్ కంటెంట్ ఉండటం వల్ల కల్లు తాగడం వల్ల నిషా వస్తుంది. కానీ నీరా మాత్రం కొబ్బరి నీళ్ళలా తియ్యగా ఉంటుంది. అందుకే ఉదయాన్నే నీరాని చెట్టు నుంచి తీసుకొని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతుంటారు.

# ఘాటైన మటన్ దాల్ ఘోస్ట్..

**ఆరోగ్యంతో పాటు రుచిలో ఏమాత్రం తీసిపోని రెసిపీల్లో మటన్ దాల్ ఘోస్ట్ కూడా ఒకటి. మసాలా దినుసులు, పప్పు కలిపి దీనిని తయారు చేస్తారు. ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే దీనిని చలికాలంలో తినడం వల్ల సీజన్ వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి. అలాగే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా వెంటనే దూరమైపోతాయి. అంతటి ప్రయోజనాలతో పాటు ఎంతో రుచికరంగా ఉండే ఈ మటన్ దాల్ ఘోస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**



మటన్ దాల్ ఘోస్ట్ తయారీకి కావాల్సిన పదార్థాలు “2024 మోస్ట్ ఫేవరెట్ రెసిపి. బోన్‌లెస్ మటన్ కందిపప్పు కారం రుచికి సరిపడా ఉప్పు పసుపు పచ్చిమిర్చి నూనె ఉల్లిపాయలు అల్లం వెల్లుల్లి పేస్ట్ జీలకర్ర పొడి ధనియాల పొడి గరం మసాలా నిమ్మరసం కొత్తిమీర కరివేపాకు మటన్ దాల్ ఘోస్ట్ తయారీ విధానం ఈ మటన్ దాల్ ఘోస్ట్ తయారు చేయడం చాలా సులభం. ముందుగా ఒక కుక్కర్ తీసుకోవాలి. అందులో మనం తీసుకున్న బోన్‌లెస్ మటన్, పప్పు, కొద్దిగా నూనె, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని 10 నుంచి 12 విజిల్స్ వచ్చే వరకు బాగా ఉడికించుకోవాలి. ఆ తరువాత ఆ మటన్, పప్పును పక్కన పెట్టేసి చల్లారేవరకు అలానే ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ తీసుకోవాలి. అందులో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసుకొని వాటి రంగు మారేంత వరకు వాటిని వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయే వరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులోనే కారం, పసుపు, ఉప్పు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, గరం మసాలా వేసుకొని.. మనం ముందుగా వేసుకున్న ఆయిల్ పైకి తేలేంత వరకు బాగా వేయించుకోవాలి. అవి బాగా వేగిన తరువాత ముందుగా మనం ఉడికించి చల్లార్చుకున్న మటన్, పప్పును అందులో వేసుకోవాలి. ఇప్పుడు ఆ పప్పు, మటన్ మొత్తం మసాలాకు సరిగ్గా పట్టే విధంగా బాగా కలుపుకోవాలి. అనంతరం ఒక పది నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. ఆయిల్ పైకి తేలాక నిమ్మరసం, కొత్తిమీర వేసుకొని చల్లుకొని కిందకు దించుకుంటే మటన్ దాల్ ఘోస్ట్ సిద్ధమైనట్లే. దీనిని వేడి వేడి అన్నం, చపాతీతో తిన్నా ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

# రవ్వ లడ్డు ఇలా చేసుకుంటే ఎన్నైనా తినేస్తారు



**రవ్వ లడ్డు.. పంచ దార, నెయ్యి, బొంబాయి రవ్వ, జీడిపప్పు, ఎండు ద్రాక్షలతో తయారు చేసే దక్షిణ భారతీయ స్వీట్. భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో దీనిని సుజీ లడూ అని పిలుస్తారు, వీటిని సాధారణంగా పండు గల సమయంలో తయారు చేస్తారు. ఈ రవ్వ లడ్డూలు చాలా రుచికరంగా ఉంటాయి..నోట్లో పెట్టుకుంటే ఇట్టే కరిగిపోతాయి. రవ్వ లడ్డూని స్వీట్ షాపులలో ఉంటే టేస్ట్ లా ఇంట్లోనే చాలా ఈజీగా చేసుకోవచ్చు. రవ్వ లడ్డు తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.**

**రవ్వ లడ్డూ తయారీకి కావాల్సిన పదార్థాలు** -పాలు -చక్కెర -బొంబాయి రవ్వ -యాలకల పొడి -నెయ్యి -బాదంపప్పు -ఎండుద్రాక్ష -జీడిపప్పు

**రవ్వ లడ్డూ తయారీ విధానం** -ముందుగా స్టవ్ ఆన్ చేసి బాండీ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేయండి. నెయ్యి కొంచెం వేడెక్కిన తర్వాత అందులో 1 కప్పు బొంబాయి రవ్వ పోసి కలుపుతూ బ్రౌన్ కలర్ వచ్చేదాకా వేయించి దాన్ని ఓ ప్లేట్ లోకి తీసుకొని పక్కనపెట్టి ఆరనివ్వాలి. తర్వాత అదే బాండీలో కొంచెం నెయ్యి వేసి కొంచెం వేడెక్కాక అందులో కట్ చేసిన బాదంపప్పు పలుకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష వేసి దోరగా వేయించుకొని తీసి వేరే గిన్నెలో పెట్టుకోండి. ఇప్పుడు ప్లేట్ లో పక్కనపెట్టుకున్న రవ్వ ఆరిపోయి ఉంటే అందులో 1 కప్పు చక్కెర,1 టీస్పూన్ యాలకల పొడి,కొంచెం నెయ్యి పోసి మొత్తం కలిసేలా కలపి ఇందులోనే వేయించిన బాదం,జీడిపప్పు,ఎండ్రుద్రాక్షాలను,కాచి గోరువెచ్చగా ఉంచిన కొన్ని పాలు కొంచెం కొంచెం పోస్తూ కలపండి. పాలు ఎక్కువగా పోయకూడదు. తర్వాత ఆ మిశ్రమాన్ని చేతిలోకి తీసుకొని మీకు నచ్చిన సైజులో లడ్డూలా చేసుకోండి. అంతే రవ్వ లడ్డూ రెడీ. ఇవి వారం రోజుల దాకా నిల్వ ఉంటాయి.

### కచ్చితంగా చేసుకోవాల్సిన

# కొబ్బరి బూరెలు..


**సంక్రాంతి అంటేనే ప్రతి తెలుగు వ్యక్తికి గుర్తుకొచ్చేది ఎంతో ఇష్టమైన పిండి వంటలు. సంక్రాంతికి రకరకాల పిండి వంటలు చేస్తారు. వాటిని కొన్ని రోజుల పాటు పల్లెటూరిలో పచ్చని చెట్ల మధ్యలో కూర్చొని తింటూ మళ్ళీ పట్నానికి వచ్చేటప్పుడు వాటిని బ్యాగుల్లో పెట్టుకొని తీసుకొస్తుంటాం. వాటిని తినేటప్పుడు వాటి రుచి, ఆ కమ్మదనం వర్ణించడం కూడా చాలా కష్టం. అలా ఊహించుకుంటేనే నోట్లో లాలాజలం ఊరుతుంది కదూ..అయితే ఈ సంక్రాంతికి ప్రతి ఒక్కరి ఇంట్లో కచ్చితంగా ఓ ప్రత్యేకమైన వంటకాన్ని తయారు చేస్తారు. అదే కొబ్బరి బూరెలు. ఇవి తినడానికి ఎంతగానో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఈ సంక్రాంతికి మీ ఇంటికి వచ్చే కొడుకు, కూతుళ్ళకు ఈ కొబ్బరి బూరెలు పెట్టి వారిలోని కుంభకర్ణుడిని శాంతపరచండి. ఇంతకీ ఈ కొబ్బరి బూరెలు ఎలా చేసుకోవాలని ఆలోచిస్తున్నారా? అందుకే కదండీ మేమున్నది.. మీకోసం ఈ కొబ్బరి బూరెలు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది అంతా ఈ స్టోరీలో వివరించాం. చదువుకొని వంటలు చకచకా చేసేయండి..**




కొబ్బరి బూరెలు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యం పిండి – 1 కిలో పచ్చి కొబ్బరి – 1 కిలో బెల్లం – 500 గ్రాములు యాలకుల పొడి – 1 టీస్పూన్ నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు నూనె – వేయించడానికి తగినంత వంటసోడా – అర టీస్పూన్

కొబ్బరి బూరెలు తయారీ విధానం “బెంగాలీ స్పెషల్ ‘మాచ్చర్ జోల్’..వీధిలో వెళ్లేవాళ్లు కూడా వాసనకి పరిగెత్తుకొస్తారు..ఇదిగో రెపిపి” ముందుగా మనం తీసుకున్న బెల్లంను ముక్కలు ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం వాటిని ఓ నీటిలో వేసుకొని మందపాటి పాకం మాదిరిగా చేసుకోని పక్కన పెట్టుకోవాలి. పాకం చల్లారిన తరువాత దానిని ఓ మిక్సీలో వేసుకొని రుబ్బుకోవాలి. అనంతరం దానిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కొబ్బరి తీసుకొని దానిని బాగా తురుముకోవాలి. వీలైతే కొబ్బరి తురుముతో తురుముకోవాలి. లేకపోతే చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకొని మిక్సీలో వేసుకొని తురుముకోవచ్చు. ఇప్పుడు ఓ పాత్ర తీసుకోవాలి. అందులో బియ్యం పిండి, కొబ్బరి తురుము, బెల్లం పాకం, యాలకుల పొడి వంటసోడా వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి దానిపై ఓ కడాయి పెట్టుకోవాలి. అందులో బూరెలు వేయించుకోవడానికి సరిపడా నూనెను కూడా వేసుకోవాలి. ఇప్పుడు కొబ్బరి బూరెలు చేసుకోవడానికి కలుపుకున్న మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేసుకోవాలి. ఆ బూరెలు రెండు వైపులా లేత బంగారు వర్ణంలోకి వచ్చేవరకు బాగా వేయించుకోవాలి. ఆ తరువాత వాటిని ఓ ప్లేట్‌లోకి తీసుకుంటే ఎంతో రుచికరమైన కొబ్బరి బూరెలు సిద్ధమైనట్లే. దీని రుచి అద్భుతంగా ఉంటుంది. తిన్నకొద్దీ తినాలనిపిస్తుంది.

# సినిమా న్యూస్




## షారుక్ కొడుకు డెబ్యూ.. తమన్నా ఫుల్ సాంగ్ చూశారా?



బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ రీసెంట్ గా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. హీరో అవుతారని అంతా అనుకుంటే రొటీన్ కు భిన్నంగా డైరెక్టర్ గా డెబ్యూ ఇచ్చారు. ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ తో దర్శకుడిగా మారారు. ఏడు ఎపిసోడ్ల ఆ సిరీస్.. ఇటీవల నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. సిరీస్ లో షారుక్ ఖాన్ నుంచి దిశా పటానీ వరకు ఎంతో మంది స్టార్ సెలబ్రిటీలు నటించారు. టాలీవుడ్ దర్శక ధీరుడు రాజమౌళి కూడా క్యామియో రోల్ పోషించారు. అదే సమయంలో స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాతో స్పెషల్ సాంగ్ ను మేకర్స్ చేయించారు. గఫూర్ అంటూ సాగే ఆ సాంగ్ ను ఇప్పటికే గ్లింప్స్ రూపంలో రిలీజ్ చేశారు. కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తో ఓ రేంజ్ లో అదరగొడుతున్న తమన్నా.. గఫూర్ సాంగ్ లో కూడా అంతే రీతిలో సందడి చేశారు. ఫుల్ గ్రేస్ తో స్టెప్పులు వేసిన అమ్మడు.. తన అందచందాలతో మెప్పించారు. బాలీవుడ్ ఒకప్పటి విలన్లు అయిన శక్తి కపూర్, గుల్షన్ గ్రోవర్, రంజిత్ అందులో కనిపించారు. దీంతో సిరీస్ పై మంచి బజ్ క్రియేటైంది. అయితే తీరా సిరీస్ స్ట్రీమింగ్ అయ్యాక.. తమన్నా సాంగ్ లేకపోవడం సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చకు దారి తీసింది. ఎందుకు సాంగ్ డిలీట్ చేశారోనని అంతా డిస్కస్ చేసుకున్నారు. ఇంతలో మేకర్స్ రెస్పాండ్ అయ్యారు. గఫూర్ సాంగ్ సిరీస్ లో భాగం కాదని, దానిని కేవలం ప్రమోషనల్ వీడియోగా మాత్రమే చేశామని తెలిపారు. ఆ తర్వాత పూర్తి ప్రమోషనల్ వీడియోను విడిగా విడుదల చేస్తామని చెప్పిన మేకర్స్.. చెప్పినట్లు రిలీజ్ చేశారు. ప్రస్తుతం టాప్-10 ట్రెండింగ్ లో యూట్యూబ్ లో తమన్నా సాంగ్ సందడి చేస్తోంది. అందరినీ ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది. సాంగ్ లో మిల్కీ బ్యూటీ సిజ్లింగ్ డ్రెస్సెస్ తో అదరగొట్టేశారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఒక్కో స్టెప్.. తమన్నా దుమ్మురేపిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. తన గ్లామర్ తో కట్టిపడేస్తుందని అంటున్నారు. ఏదేమైనా సిరీస్ లో సాంగ్ ఉంటే ఇంకా బాగుండేదని కామెంట్లు పెడుతున్నారు. ఇప్పుడు యాడ్ చేసినా సూపర్ అని అంటున్నారు. అయితే మేకర్స్ మాత్రం ప్రమోషనల్ వీడియో అని అఫీషియల్ గా అనౌన్స్ చేసి.. గఫూర్ సాంగ్ ఫుల్ వీడియో షేర్ చేశారు. మరి మీరు చూశారా?

## గ్లామర్ తో కట్టిపడేస్తున్న దిశాపటాని.. ఫోటోలు వైరల్!



దిశా పటానీ.. నటనతోనే కాదు గ్లామర్ తో కూడా కట్టిపడేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. పూరీ జగన్నాథ్ హీరోగా మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తొలిసారి పలకరించింది. మొదటి సినిమాతోనే తన అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ చిన్నది. ఇందులో తన నటనతో అబ్బురపరిచిన ఈమె.. ఆ తర్వాత హిందీలో పలు ప్రాజెక్టులలో అవకాశాలు అందుకొని అక్కడ సత్తా చాటుతూ దూసుకుపోతోంది. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో 'స్త్రీ 2' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఊహించని కలెక్షన్స్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు ఈ సినిమా కలెక్షన్స్ తో అటు బాలీవుడ్ పరిశ్రమ కూడా ఊపిరి పీల్చుకుంది అనడంలో సందేహం లేదు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా వచ్చి సంచలనం సృష్టించి.. తన ఖాతాలో ఒక బ్లాక్ బాస్టర్ విజయాన్ని వేసుకున్న దిశాపటానీ ఇప్పుడు 'స్త్రీ 3' అనే మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. అలా ఒకవైపు తన సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే.. మరొకవైపు ఇలా అభిమానులను ఆకట్టుకుంటూ మరింత వైరల్ గా మారింది అని చెప్పవచ్చు. తాజాగా అభిమానులను ఆకట్టుకోవడానికి వైట్ కలర్ ఫ్రాక్ ధరించి అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. ముఖ్యంగా ఎద అందాలను చూపిస్తూ.. కొంటె చూపులతో కుర్రకారును మాయ చేస్తోంది. అంతేకాదు ఈ ఫోటోలకు ఆమె ఇచ్చిన ఫోజులు కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి అనడంలో సందేహం లేదు. అంతలా తన గ్లామర్ తో కట్టిపడేస్తోంది దిశా పటానీ. లేడీ ఓరియెంటెడ్ మూవీగా వచ్చి సంచలనం సృష్టించి.. తన ఖాతాలో ఒక బ్లాక్ బాస్టర్ విజయాన్ని వేసుకున్న దిశాపటానీ ఇప్పుడు 'స్త్రీ 3' అనే మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. అలా ఒకవైపు తన సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే.. మరొకవైపు ఇలా అభిమానులను ఆకట్టుకుంటూ మరింత వైరల్ గా మారింది అని చెప్పవచ్చు. తాజాగా అభిమానులను ఆకట్టుకోవడానికి వైట్ కలర్ ఫ్రాక్ ధరించి అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. ముఖ్యంగా ఎద అందాలను చూపిస్తూ.. కొంటె చూపులతో కుర్రకారును మాయ చేస్తోంది. అంతేకాదు ఈ ఫోటోలకు ఆమె ఇచ్చిన ఫోజులు కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి అనడంలో సందేహం లేదు. అంతలా తన గ్లామర్ తో కట్టిపడేస్తోంది దిశా పటానీ. దిశాపటానీ ఫోటోలు చూసిన అభిమానులు, ఫాలోవర్స్, నెటిజన్స్ పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది నెట్ ఫాలోవర్స్ లవ్ ఎమోజీలను షేర్ చేస్తే.. మరి కొంత మంది ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది రేడియంట్ గ్లాస్ స్కిన్ అంటూ ఆమె మేని ఛాయను పొగుడుతూ కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు దిశా పటాని గ్లామర్ పై కామెంట్లు చేయడం ఇప్పుడు వైరల్ గా మారింది. 1992 జూన్ 13న ఉత్తరప్రదేశ్లోని బరేలిలో జన్మించింది. ఈమె తండ్రి జగదీష్ సింగ్.. ఈయన ఒక పోలీసు అధికారి. ఈమె తల్లి హెల్త్ ఇన్స్పెక్టర్.. అక్క కుష్బూ పటానీ. భారత సైన్యంలో మేజర్ గా పని చేస్తున్నారు. అలాగే ఫిట్నెస్ కోచింగ్, ఎంటర్ప్రెన్యూర్ కూడా. అంతేకాదు ఈమెకు సూర్యాన్ష్ పటానీ అనే తమ్ముడు కూడా ఉన్నారు. లక్నోలోని అమిటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం పూర్తి చేసింది. అంతేకాదు పాండ్స్ ఫెమినా మిస్ ఇండియా ఇండోర్ 2013లో మొదటి రన్నరప్ గా కూడా నిలిచింది. ఈమె ప్రత్యేకతల విషయానికి వస్తే.. గూగుల్ లో 2016లో అత్యధికంగా సెర్చ్ చేసిన ప్రముఖుల జాబితాలో ఈమె ఐదవ స్థానాన్ని దక్కించుకున్నారు. 2019లో ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ 100 జాబితాలో చోటు సంపాదించుకున్న ఈమె ఏడాదికి 58 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్న నటిగా 43వ స్థానంలో నిలిచింది. అంతేకాదు టైమ్స్ 50 మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ జాబితాలో కూడా తరచూ చోటు సంపాదించుకుంటుంది.

## దసరా కల్లా నేషనల్ క్రష్ ఎంట్రీ పై క్లారిటీ!



బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ -క్రిష్ నుంచి 'క్రిష్ 4'కి సన్నాహకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈసారి హృతిక్ రోషన్ నటించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా తీసుకుంటున్నారు. దీంతో సినిమా మరింత ప్రతిష్టాత్మ కంగా మారింది. హృతిక్ మేకింగ్..టేకింగ్ ఎలా ఉంటుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రతీ పని హృతిక్ దగ్గరుండి చూసుకుంటున్నాడు. స్క్రిప్ట్ సిద్దం చేయడం దగ్గర నుంచి ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులన్ని తన కను సన్నలోనే జరుగుతున్నాయి. ఈ విషయంలో డాడ్ రాకేష్ రోషన్ నిర్మాతగా వెనుకుండి తాను తనయుడికి అందించాల్సినవన్నీ అందించడమే.

పోటీగా కార్పోరేట్ సంస్థలు: తనయుడు కెప్టెన్ అవుతోన్న చిత్రం కావడంతో తండ్రి కూడా అంతే సంతోషంగా ఉన్నారు. తనయుడిగా నటనకే పరిమితమవ్వకుండా డాడీ బాధ్యతలు కూడా హృతిక్ తీసుకోవడంతో తనయుడిని చూసి మురిసిపోతున్నారు. ఈ నేపథ్యంలో సినిమా గురించి ప్రపంచమే గొప్ప గా మాట్లాడుకునే స్థాయిలో ఉండాలంటే? తన నిర్మాణ సంస్థతో పాటు భారీ నిర్మాణ సంస్థలు కూడా సినిమాలో భాగం అవ్వొచ్చు అంటూ పబ్లిక్ గా ప్రకటించారు. దీంతో పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. బాలీవుడ్ సంస్థలకు పోటీగా పెట్టుబడి పెట్టడానికి రెడీ అవుతున్నాయి.

సానుకూలంగా రష్మిక స్పందన: ఈ సినిమాలో హీరోయిన్ గా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా నటిస్తోందని ప్రచారం కొన్ని రోజులుగా వైరల్ అవుతోన్న నసంగతి తెలిసిందే. బాలీవుడ్ లో ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా రష్మికని ఏరికోరి మరీ తీసుకుంటు న్నారే ప్రచారం ఠారెత్తిపోతుంది. పాన్ ఇండియాలో అమ్మడికి ఉన్న ఇమేజ్ కారణంగానే ఇంత పెద్ద ప్రాజెక్ట్ లో భాతగమవుతుందనే వార్త దావానాలా వ్యాపించింది. మరి ఇందులో నిజమెంత? అంటే ఇప్పటికే నిర్మాణ వర్గాలు ఆమెని అప్రోచ్ అవ్వడం...సానుకూలంగా స్పందించడం జరిగిందని వస్తోంది అన్నది వాస్తవమే.

రెండు భాషల్లోనూ బిజీ బిజీగా: అయితే క్లారిటీ రావడానికి మాత్రం మరికొన్ని రోజులు పడుతుందని తెలిసింది. నిర్వాహకులు ఆమెను అప్రోచ్ అవ్వగా జాయిన్ అవుతాననే ప్రామిస్ చేసిందట. కానీ అదే విషయాన్ని క్లియర్ గా ఇప్పుడే చెప్పలేనని దసరా కల్లా తాజా సినిమాలపై ఓ క్లారిటీ వస్తుందని..అనంతరం అగ్రిమెంట్ చేసుకుందామని సూచించిదట.

ప్రస్తుతం రష్మిక తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. వీటిలో ఓ లేడీ ఓరియేంటెడ్ చిత్రం కూడా ఉన్న సంగతి తెలిసిందే.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com